ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం 15 నవంబర్ 2025





# క్వాలిటీ ఎడ్యుకేషన్ ఎస్.వీ.ఎన్ సొంతం

## బాలల దినోత్సవం వైభవం... క్వాలిటీ ఎడ్యుకేషన్ పై ఆకట్టుకున్న గొట్టిపర్తి భాస్కర్ ప్రసంగం





యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్టలోని ఎస్.వీ.ఎన్. డిజిటల్ హైస్కూల్ మరియు వండర్ కిడ్స్ ప్లే స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. పిల్లలు దేశ నాయకుల వేషధారణలో అలరించి, పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా స్కూల్ ఫౌండర్ గొట్టిపర్తి భాస్కర్ గారు మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి దేశానికి సంపద అని అన్నారు. క్వాలిటీ ఎడ్యుకేషన్ ప్రాధాన్యతను వివరిస్తూ, కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రతి బిడ్డలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించడం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులుగా మనందరి బాధ్యత అని ఆయన నొక్కి చెప్పారు. ఆధునిక సాంకేతికతతో కూడిన విద్యతో పాటు, సామాజిక స్పృహను కూడా పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు, ఇతర సృజనాత్మక అంశాలలో కూడా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఇటీవల ఐఐటి ఒలంపియాడ్ పరీక్షల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన అభినయ చారిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా, కబడ్డీ నేషనల్ కాంపిటీషన్స్ కు ఎంపికైన రాకేష్, శ్రీకాంత్, సాయి ప్రకాష్ లను సన్మానించడం ద్వారా క్రీడల ప్రాముఖ్యతను తెలియజేశారు. పిల్లలు ఆనందంగా, ఆరోగ్యంగా ఎదగడానికి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. ఈ వేడుకల్లో ప్రిన్సిపాల్ గొట్టిపర్తి మాధురి, డైరెక్టర్ గొట్టిపర్తి వృతిక్ లు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విశేష వేషధారణలో అలరించిన విద్యార్థులకు బహుమతులు అందజేసి వారిని ప్రోత్సహించారు. బాలల దినోత్సవం సందర్భంగా పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

























